

## సిద్ధ ధాత్రి అవతారంలో
# సరస్వతీ అమ్మవారు

- వైభవంగా శారదీయ శరన్నవరాత్రులు..
- అలరిస్తున్న సాంస్కృతిక కార్యక్రమాలు
- అమ్మవారి దర్శనానికి పాదయాత్రగావచ్చిన భక్తులు

సుప్రసిద్ధ పుణ్యక్షేత్రం చదువుల తల్లి కొలువైన శ్రీ జ్ఞాన సరస్వతి దేవి సన్నిధిలో శారదీయ నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి. 9వ రోజు మంగళవారం అమ్మవారు సిద్ధ ధాత్రి రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. సిద్ధి అంటే ఒక పని సిద్ధించడం, ధాత్రీ అంటే ఇచ్చేది. భక్తులు కోరే పనిని తీర్చే అమ్మవారు.


# ప్రభాత సమాచారం
https: epaper.
prabhathasamacharam.com
ఆదిలాబాద్ Digital Edition
మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్
■ బుధవారం | 1 అక్టోబర్ 2025 | ■ 8 పేజీలు





## ఆశావహుల సందడి..
# స్థానిక సమరానికి సై

- మెజార్టీ సీట్లు సాధించేందుకు వ్యూహాలు
- సంక్షేమం, అభివృద్ధితో పాటు.. గత బీఆర్ఎస్ పాలనపై కాంగ్రెస్ ఫోకస్
- ప్రభుత్వ వైఫల్యాలు, అమలుకాని హామీలే బీఆర్ఎస్, బీజేపీ ప్రచారాస్త్రాలు
- యూరియా కొరతపై రైతులు ఆగ్రహంతో ఉన్నారంటున్న గులాబీ దళం
- సర్పంచ్, ప్రాదేశిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యం కార్యకర్తలకు, గ్రామస్థాయిలో నిర్దేశం
- టికెట్ల కోసం మొదలైన ప్రయత్నాలు..

■ ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి

స్థానిక సంస్థల ఎన్నికలకు రాష్ట్ర ఎన్నికల సంఘం షెడ్యుల్ విడుదల చేయడంతో గ్రామాల్లో రాజకీయాలు వేడెక్కాయి. పల్లెల్లో పట్టు సాధించుకునేందుకు రాజకీయ పార్టీలు తమ వ్యూహాలకు పదును పెడుతున్నాయి. మెజార్టీ సీట్లు సాధించుకోవడమే లక్ష్యంగా ఎత్తుగడలతో ముందుకు సాగనున్నాయి. మొదటగా ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు, ఆ తర్వాత సర్పంచ్ ఎన్నికలు జరగనుండటంతో నెలన్నర పాటు గ్రామాల్లో ఎన్నికల వాతావరణం కనిపించనుంది. ఆ తర్వాత మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికలు కూడా నిర్వహించే అవకాశం ఉంది. దీంతో రాజకీయ పార్టీలన్నీ విమర్శలు, ప్రతి విమర్శలకు కత్తులునూరుతున్నాయి. స్థానిక సంస్థల ఎన్నికలు సాధారణంగా అధికారంలో ఉన్న పార్టీకి కొంత మేర కలసివ స్తాయి. చేసిన అభివృద్ధి, సంక్షేమంతో పాటు భవిష్యత్‌లో చేయాల్సిన పనులు చెప్పుకోవడానికి అధికార పక్షానికి అవకాశం ఉంటుంది. ఇక ప్రతిపక్ష పార్టీలు ప్రభుత్వ వైఫల్యాలు, అమలుకాని ఎన్నికల హామీలపై ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ ఇరుకునపెట్టే ప్రయత్నం చేస్తున్నాయి..

వివరాలు 6లో

## తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు
# ప్రతీక బతుకమ్మ



# ఎన్నికల నిబంధనలు పాటించాలి

- జిల్లా కలెక్టర్ రాజర్షి షా
- ఎన్నికల కోడ్ నేపథ్యంలో రూ.50 వేలకుపైగా తీసుకెళ్లొద్దు
- అన్ని రాజకీయ పార్టీ నాయకులతో కలెక్టర్ సమీక్ష



2లో



## ఎన్నికల ప్రక్రియను
# సజావుగా నిర్వహించాలి

- మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్
- రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులకు శిక్షణ
- విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు - 3లో

# దసరాకు చుక్కా.. ముక్కా బంద్





# అధికారులు తమ విధులను సమర్థవంతంగా నిర్వహించాలి

■ నోడల్ అధికారుల సమావేశంలో మంచిర్యాల జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల, సెప్టెంబర్ 30 (ప్రభాత సమాచారం)**
2వ సాధారణ పంచాయతీ ఎన్నికలలో భాగంగా నోడల్ అధికారులకు కేటాయించిన విధులను సమర్ధవంతంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో డీసీపీ భాస్కర్, జిల్లా అదనపు కలెక్టర్ చంద్రయ్య, బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, మంచిర్యాల మండల అధికారి శ్రీనివాస్ రావు, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి గణపతి లతో కలిసి ఎన్నికల నోడల్ అధికారులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులతో ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు, ఎన్నికల ప్రక్రియ నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో భాగంగా విధులు కేటాయించబడిన అధికారులు తమ విధులను బాధ్యతాయుతంగా నిర్వహించాలని, ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. మండల స్థాయిలో మండల తహసిల్దార్ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు పకడ్బందీగా చేపట్టాలని, రాజకీయ పార్టీలు, అభ్యర్థుల సభలు, సమావేశాల కొరకు అనుమతి జారీ చేయడం జరుగుతుందని, సంబంధిత సమాచారాన్ని ఖర్చుల పర్యవేక్షణ బృందానికి అందించినట్లయితే నిబంధనలకు లోబడి ఖర్చుల పరిశీలన చేస్తారని తెలిపారు. సరైన అనుమతులు లేకుండా సభలు, సమావేశాలు నిర్వహించకూడదని, ఆ దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఫ్లయింగ్ సర్వేయలెన్సు టీం, స్టాటిస్టిక్ సర్వేయలెన్సు టీం, వీడియో సర్వేయలెన్సు టీంలలో ఒక ఇంజనీర్, ఒక పోలీసు శాఖ సిబ్బంది తప్పనిసరిగా ఉండాలని తెలిపారు. మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్, మ్యాన్ పవర్, బ్యాలెట్ బాక్సెస్, రవాణా, శిక్షణ, సామాగ్రి నిర్వహణ, ఖర్చుల పరిశీలన, పరిశీలకులు, బ్యాలెట్ పేపర్ -పోస్టల్ బ్యాలెట్, మీడియా కమ్యూనికేషన్, హెల్ప్ లైన్, ఫిర్యాదులు-పరిష్కారాలు, ఓటర్ స్లిప్పుల పంపిణీ, నివేదికలు, వెబ్ కాస్టింగ్, ఫలితాల పర్యవేక్షణ అంశాలకు సంబంధించి నోడల్ అధికారులను నియమించడం జరిగిందని తెలిపారు. విధులు కేటాయించబడిన అధికారులు ఎన్నికల సంఘం నిబంధనల మేరకు ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పారదర్శకంగా, నిష్పక్షపాతంగా విధులు నిర్వర్తించాలని, జిల్లాలో 2వ సాధారణ పంచాయతీ ఎన్నికలు సజావుగా సాగేలా సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల ప్రవర్తన నియామావళి పకడ్బందీగా అమలు చేయాలి

నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



**నిర్మల్, సెప్టెంబర్ 30 (ప్రభాత సమాచారం)**
జిల్లాల్లో ఎన్నికల ప్రవర్తన నియమావళిని పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా పరిషత్, గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు, ఎన్నికల నిర్వహణకు అంశాలపై అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి పకడ్బందీగా అమలయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతీ అధికారి ఎలక్షన్ కోడ్ తప్పనిసరిగా పాటించాలన్నారు. ఎన్నిలక కోడ్ అమలులో ఉన్నందున గ్రామాల్లో ఎటువంటి రాజకీయ ఫ్లెక్సీలు, వాల్ పెయింటింగ్స్ ఉండకూడదన్నారు. రాజకీయ పార్టీల కార్యక్రమాలకు అధికారుల అనుమతి తప్పనిసరి అని స్పష్టం చేశారు. అభ్యర్థుల ఎన్నికల వ్యయానికి సంబంధించిన వివరాలను అధికారులు పర్యవేక్షించాలని చెప్పారు. అంతర్రాష్ట్ర సరిహద్దుల వద్ద ఇప్పటికే చెక్ పోస్టులు ఏర్పాటు చేశామని, అధికారులు ఎప్పటికప్పుడు చెక్ పోస్టులను తనికి చేస్తూ ఉండాలని చెప్పారు. ఎన్నికల ప్రక్రియ సజావుగా జరిగేందుకు ఎఫ్ఎస్టి, వివిస్టి, ఎస్ఎస్టీ బృందాలు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని వివరించారు. రూట్ అధికారులు పోలింగ్ కేంద్రాలకు ముందుగానే వెళ్లి, ఆయా మార్గాల్లో ఏవైనా ఇబ్బందులు ఉన్నాయేమో చూడాలన్నారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు ఇబ్బందులు కలుగకుండా మౌలిక వసతులు కల్పించాలని చెప్పారు. ఎన్నికల విధులు నిర్వహించే అధికారులకు విస్తృత శిక్షణా కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, ఆర్డీవో రత్నకళ్యాణి, జెడ్పీ సీఈవో గోవింద్, డిపిఓ శ్రీనివాస్, సిపిఓ జీవరత్నం పాల్గొన్నారు.



# ఎన్నికల నిబంధనలు కచ్చితంగా పాటించాలి

ఆదిలాబాద్ ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్, సెప్టెంబర్ 30 (ప్రభాత సమాచారం)**
స్థానిక సంస్థల ఎన్నికల కోడ్ అమల్లో ఉన్న నేపథ్యంలో అభ్యర్థులు, వివిద పార్టీల నేతలు ఎన్నికల నియమావళిని పాటించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజర్షి షా సూచించారు. కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో మంగళవారం ఆల్ పార్టీ సమావేశాన్ని ఏర్పాటు చేయగా.. ఎస్పీ అఖిల్ మహాజన్‌తో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు జిల్లలో రెండు విడతల్లో జరగనున్నాయని తెలిపారు. పార్టీల నేతలు ఎన్నికల నియమ నిబంధనలను పాటించాలని సూచించారు. ప్రచారం కోసం జడ్పీటీసీ, ఎంపీటీసీ అభ్యర్థులు ఆర్డీఓ లేదా సబ్ కలెక్టర్ నుంచి, గ్రామపంచాయతీకి అయితే తహసీల్దార్ నుంచి అనుమతులు తీసుకోవాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ఓటర్లను ప్రలోభాలకు గురి చేసే పనులు చేయవద్దని, ప్రశాంత వాతావరణంలో ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యేలా సహకరించాలన్నారు.

**రూ.50 వేలకు పైగా నగదు తీసుకెళ్లవద్దు ఎస్పీ అఖిల్ మహాజన్..**

జిల్లా వ్యాప్తంగా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా అన్ని చర్యలు తీసుకుంటామని ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు.ఎన్నికల నిబంధనల మేరకు ప్రజలు రూ.50 వేలకు పైగా నగదు తీసుకెళ్లద్దని,ఎక్కువ నగదు తీసుకెళ్తే దానికి సంబంధించి ఆధారాలు వెంట ఉంచుకోవాలన్నారు. ర్యాలీలు,మైక్ సెట్ కోసం 14 గంటల ముందు అనుమతి తీసుకోవాల్సి ఉంటుందన్నారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ శ్యామల దేవి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజేశ్వర్, అసిస్టెంట్ శిక్షణ కలెక్టర్ సలోని చబ్ర, ఆర్డీఓ స్రవంతి, ఆయా శాఖల అధికారులు, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.



## భక్తి శ్రద్ధలతో పండుగ జరుపుకోవాలి


**బోథ్, సెప్టెంబర్ 30 (ప్రభాత సమాచారం)**
మండలంలోని ధన్నూర్, బోథ్ గ్రామాలలో ఉన్న దుర్గామాత మండపాలను మంగళవారం బోథ్ ఏమ్మెల్యే అనిల్ జాదవ్ సందర్శించారు. పలు గ్రామాలలో గ్రామస్థులు ఎమ్మెల్యేకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అందరూ ఐక్యమత్యంగా భక్తిశ్రద్ధలతో పండుగ జరుపుకోవాలన్నారు. వీరివెంట మండల నాయకులు, కార్యకర్తలు, తదితరులున్నారు.



## 'సుస్మిర్' గ్రామస్తులంతా గిరిజనులే

రిజర్వేషన్ మాత్రం బీసీ మహిళా..!

**బెజ్జూర్, సెప్టెంబర్ 30 (ప్రభాత సమాచారం)**
బెజ్జూరు మండలం సుష్మీర్ గ్రామంలో అంతా గిరిజనులే ఉన్నారు. ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన రిజర్వేషన్లలో సర్పంచ్ మాత్రం బీసీ మహిళకు కేటాయించారు. సర్పంచ్ తో పాటు ఆరు వార్డు సభ్యులకు అలాగే కేటాయించారు. బెజ్జూరు మండలంలో సుష్మీర్ గ్రామంలో 2011 జనాభా లెక్కల ప్రకారం ..311 మంది జనాభా ఉన్నారు. అందులో 303 మంది గిరిజనులు ఉండగా.. పదిమంది దళితులు ఉన్నారు. సుస్మిర్ గ్రామంలో 203 గిరిజన ఓటర్లు ఉన్నారు. మిగతా పదిమంది ఎస్సీ ఓటర్లు ఉన్నారు. కానీ తెలంగాణ ప్రభుత్వం ఇటీవల సర్పంచ్ రిజర్వేషన్లను ప్రకటించింది. ఈ గ్రామంలో అసలు బీసీలే లేకున్నా బీసీ రిజర్వేషన్ ప్రకటించడం పట్ల విస్మయం వ్యక్తం చేస్తున్నారు. ఈ గ్రామంలో బీసీల లేనప్పటికీ బీసీ




రిజర్వేషన్ ప్రకటించడం పట్ల ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రిజర్వేషన్లు మార్పు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు. బెజ్జూర్ మండలం తుమ్మలగూడెంలో బీసీ మహిళకు అదృష్టం వరించింది. కేవలం ఒక్క ఇల్లు మాత్రమే ఉన్న బీసీ మహిళకు సర్పంచ్ పదవీ దక్కనుంది. తుమ్మలగూడ గ్రామంలో 650 జనాభా ఉంది. 325 మంది ఓటర్లు ఉన్నారు. ఎక్కువ శాతం ఓటర్లు దళితులే ఉన్నారు. అయిన ప్పటికీ సర్పంచ్ రిజర్వేషన్ మాత్రం బీసీకి కేటాయించడం గమనార్హం.

# పనులు వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలి

ఇందిరా మహిళా శక్తి భవన నిర్మాణ పనులను పరిశీలించిన మంచిర్యాల కలెక్టర్ కుమార దీపక్



**మంచిర్యాల, సెప్టెంబర్ 30 (ప్రభాత సమాచారం)**
జిల్లా కేంద్రంలోని పాత మంచిర్యాల ప్రాంతంలో నిర్మిస్తున్న ఇందిరా మహిళా శక్తి భవన్ నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం మంచిర్యాల పట్టణం పాత మంచిర్యాల ప్రాంతంలో కొనసాగుతున్న ఇందిరా మహిళా శక్తి భవన్ నిర్మాణ పనులను ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం మహిళల సంక్షేమం, ఆర్థిక అభివృద్ధి లక్ష్యంగా అనేక పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తుందని తెలిపారు. స్వయం సహాయక సంఘాలకు ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా రుణ సదుపాయం కల్పించి వ్యాపారాలు నిర్వహించి ఆర్థిక అభివృద్ధి చెందే విధంగా ప్రోత్సహిస్తుందని తెలిపారు. మహిళల సంక్షేమం దృష్ట్యా అనేక కార్యక్రమాలు అమలు చేస్తుందని, ఈ క్రమంలో పాత మంచిర్యాల ప్రాంతంలో చేపట్టిన ఇందిరా మహిళా శక్తి భవన్ నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు, సంబంధిత గుత్తేదారుల సమన్వయంతో చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## ఎన్నికల ప్రవర్తన నియమావళి
# కచ్చితంగా పాటించాలి

**మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల, సెప్టెంబర్ 30 (ప్రభాత సమాచారం)** రాష్ట్రంలో 2వ సాధారణ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో ఎన్నికల ప్రవర్తన నియమావళి ఖచ్చితంగా పాటించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య, బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి గణపతి, జిల్లా విద్యాధికారి యాదయ్య, జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్, నోడల్ అధికారులతో కలిసి రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులకు పంచాయతీ ఎన్నికల నిర్వహణపై ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పంచాయితీ ఎన్నికల ప్రకటన విడుదల అయినందున తదనగుణంగా ఎన్నికల నిర్వహణలో అధికారులకు అవసరమైన శిక్షణ అందించడం జరుగుతుందని తెలిపారు. నామినేషన్ ప్రక్రియ నుండి ఎన్నికల ఫలితాలు ప్రకటించే వరకు ఎన్నికల నోటిఫికేషన్, నామినేషన్, నామినేషన్ల పరిశీలన, పోటీలో ఉండే అభ్యర్థుల తుది జాబితా, పోస్టల్ బ్యాలెట్ పంపిణీ, ఫొటో ఓటర్ స్లిప్పుల పంపిణీ, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్, పోలింగ్ కేంద్రాలలో ఏర్పాట్లు, ఓటింగ్ నిర్వహణ ప్రక్రియ, ఫలితాలు వంటి ప్రతి అంశంపై అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. విధులు కేటాయించబడిన అధికారులు ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ఎన్నికల ప్రక్రియ సజావుగా నిర్వహించాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళి ఖచ్చితంగా పాటించాలని తెలిపారు. నామినేషన్ల పరిశీలన, ఓట్ల లెక్కింపు అంశాలలో జాగ్రత్తగా వ్యవహరించాలని, ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం ఎన్నికల ప్రక్రియ నిర్వహించాలని తెలిపారు. మాస్టర్



ట్రైనర్ల ద్వారా అందిస్తున్న శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని, ఎన్నికల ప్రక్రియ నిర్వహణలో ఎలాంటి అనుమానాలు, అపోహలు ఉన్నా శిక్షణ సమయంలో నివృత్తి చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలి

**కుభీర్, సెప్టెంబర్ 30 (ప్రభాత సమాచారం)** స్థానిక సంస్థల ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం ప్రతి ఒక్క కార్యకర్తలు, నాయకులు కష్టపడి పని చేయాలని ఆ పార్టీ నాయకుడు కిరణ్ కొమ్రెవార్ అన్నారు. మంగళవారం కుభీర్‌లో ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కిరణ్ కొమ్రెవార్ మాట్లాడుతూ.. జడ్పిటిసి, ఎంపీటీసీ ఎలక్షన్లలో దీటైన అభ్యర్థులను ఎంపిక చేసి వారి గెలుపు కోసం అందరూ సమన్వయంతో పనిచేయాలన్నారు. ఆరు గ్యారంటీల పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందన్నారు. బీఆర్ఎస్ పార్టీ విడుదల చేసిన కాంగ్రెస్ పార్టీ బాకీ కార్డులను పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలోవ్యవసాయ సహకార సంఘం చైర్మన్ రేకులు గంగ చరణ్, నాయకులు లోలం శ్యాంసుందర్,మండల బిఆర్ ఎస్ అధ్యక్షులు ఎన్నిల అనిల్, మాజీ వైస్ ఎంపీపీ మొహీనుద్దీన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వాషింగ్టన్‌లో బెల్లంపల్లి మహిళకు అరుదైన గౌరవం

**బెల్లంపల్లి, సెప్టెంబర్ 30 (ప్రభాత సమాచారం)** బెల్లంపల్లి పట్టణానికి చెందిన ఆవుల కొమురయ్య, నిర్మల దంపతుల కుమార్తె ఆవుల స్రవంతి సోమవారం వాషింగ్టన్ డిసి వర్జినియాలో ఏర్పాటుచేసిన 20వ బతుకమ్మ వేడుకల్లో పాల్గొని మొదటి బహుమతి సాధించారు. తెలంగాణ డెవలప్మెంట్ ఫోరం డిసి వ్యవస్థాపక అధ్యక్షురాలు కవిత చల్ల చేతుల మీదుగా ఈ బహుమతిని అందుకొని విదేశాల్లో తెలంగాణ ఖ్యాతిని చాటారు. తెలంగాణ ఆత్మగౌరవ ప్రతీకైన బతుకమ్మకు ఈ ప్రాంతంలోనే కాకుండా విదేశాల్లో కూడా మంచి ఆదరణ ఉందని బతుకమ్మ రీల్‌తో మరోసారి నిరూపించారు. ముఖ్యఅతిథిగా గాయని హాజరై స్రవంతిని అభినందించారు.





## ఎన్నికల కోడ్‌తో ఫ్లెక్సీల తొలగింపు

**జన్నారం, సెప్టెంబర్ 30 (ప్రభాత సమాచారం)** జన్నారం మండల కేంద్రంలోని వివిధ కాలనీల్లో వివిధ గ్రామాల్లో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను పంచాయితీ అధికారులు తొలగిస్తున్నారు. స్థానిక ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చింది. దీంతో కలెక్టర్ ఆదేశాల మేరకు మంగళవారం బస్టాండ్ ఏరియా, కవ్వాల్ చౌరస్తా, అంగడి బజార్, ధర్మారం చౌరస్తా ప్రాంతాల్లో ఉన్న వివిధ పార్టీలకు చెందిన ఫ్లెక్సీలను పంచాయతీ ఈవో రాహుల్ ఆధ్వర్యంలో తొలగించారు. అలాగే అన్ని గ్రామాల్లో ఆయా కార్యదర్శిలు పంచాయతీ సిబ్బందితో ఫ్లెక్సీలను తొలగిస్తున్నారు. ఎన్నికల కోడ్ ఉన్నందున అనుమతి లేకుండా ఫ్లెక్సీలను ఏర్పాటు చేసుకోవద్దన్నారు. అనుమతి లేకుండా ఫ్లెక్సీలను ఏర్పాటు చేస్తే నిర్దాక్షిణ్యంగా వాటిని తీసేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిబ్బంది ఉన్నారు.

## ఘనంగా సద్దుల బతుకమ్మ సంబురాలు



**జన్నారం, సెప్టెంబర్ 30 (ప్రభాత సమాచారం)** జన్నారం మండలంలోని పలు గ్రామాల్లో సద్దుల బతుకమ్మ పండుగను మహిళలు ఘనంగా నిర్వహిస్తున్నారు. బతుకమ్మను పురస్కరించుకొని జన్నారం శివారులోని పోలీస్ స్టేషన్ సమీపంలో ఉన్న వాగు దగ్గర పెద్ద బతుకమ్మను ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర నాయకులు సోహెల్షా ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. అక్కడ మహిళలు, యువతులు పెద్ద బతుకమ్మ చుట్టూ తిరుగుతూ ఆడి పాడారు. బతుకమ్మ వేడుకల్లో ఖానాపూర్ ఎమ్మెల్యే వెడమ బొజ్జు పటేల్ పాల్గొని మహిళలతో కలిసి ఆడి పాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బతుకమ్మ పండుగను మహిళలు ఘనంగా సాంప్రదాయ బద్ధంగా నిర్వహించుకోవాలన్నారు. కలమడుగు తదితర గ్రామాల్లో కూడా మహిళలు సద్దుల బతుకమ్మ సంబరాలు నిర్వహిస్తున్నారు. దీంతో గ్రామాల్లో బతుకమ్మ సంబరాలు అంబరాన్ని తాకాయి. మండల కేంద్రంలోని వాసవీ మాత ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బతుకమ్మ వద్ద ఎస్సై గొల్లపల్లి అనూష మహిళలతో కలిసి ఆడి పాడారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు ఏర్పాటు చేశారు. బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించుకున్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు మహిళలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## రావణాసుర ప్రతిమ దహనానికి ఏర్పాట్లు

**బెల్లంపల్లి, సెప్టెంబర్ 30 (ప్రభాత సమాచారం)** అక్టోబర్ 2న నిర్వహించనున్న విజయదశమి పండుగ సందర్భంగా బెల్లంపల్లి పట్టణంలోని తిలక్ క్రీడా మైదానంలో హిందూ ఉత్సవ కమిటీ సభ్యులు రావణాసుర ప్రతిమను సిద్ధం చేస్తున్నారు. ప్రతి ఏడాది లాగే ఈసారి కూడా అన్ని పార్టీల సహకారంతో తిలక్ క్రీడా మైదానంలో రావణాసుర వదను చేపట్టి దసరా వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు సిద్ధమవుతున్నారు. ఈసారి రావణాసుర వద కార్యక్రమాన్ని అడ్డుకునేందుకు దళిత సంఘాలు ప్రయత్నించినప్పటికీ ఎమ్మెల్యే వినోద్ జోక్యంతో ఈ వివాదం సద్దుమణిగింది. హిందూ ఉత్సవ కమిటీ సభ్యులతోపాటు, పలువురు వ్యాపారులు కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు చర్యలు చేపడుతున్నారు.



# దసరాకు చుక్కా.. ముక్కా బంద్

**ముథోల్, సెప్టెంబర్ 30 (ప్రభాత సమాచారం)** దసరా పండుగ మద్యం, మాంసం బంద్. అక్టోబర్ 2న దసరా పండుగ వస్తుండగా.. అదే రోజు గాంధీ జయంతి కావడంతో మద్యం, మాంసం దుకాణాలు బంద్ చేయాలని మండల పరిషత్ అధికారులు మాంసం విక్రయించే వ్యాపారులకు నోటీసులు అందజేశారు. గాంధీ జయతి రోజున మాంసం విక్రయాలపై ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పర్యవేక్షణ చేపడుతారని, ఎవరైన విక్రయాలు చేపడితే చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. ఈసారి గాంధీ జయంతి రోజునే దసరా రావడంతో మాంసం విక్రయదారులు అయోమయంలో పడ్డారు. దసరా అనగానే తెలంగాణలో ముక్కా చుక్కా తప్పనిసరి కానీ, ఆ రోజు గాంధీ జయంతి వస్తుండటంతో మాంసం విక్రయదారులు ఏం చేయాలో తెలియక తలలు పట్టుకుంటున్నారు.



**ముందు రోజు చుక్క, ముక్క...**

దసరా పండక్కి చుక్క, ముక్క తిందాం అంటే ముందే ప్లాన్ చేసుకోవాలని ప్రజలు అనుకుంటున్నారు. హిందువులలో పెద్ద పండుగ దసరా కావడంతో వ్యాపారస్తులు కూడా ప్రజలకు అనుకూలంగా ముందు రోజే మాంసం అమ్మాలని ప్లాన్ చేస్తున్నారు. మాంసం వ్యాపారస్తులు ప్రజలకు ముందస్తు సమాచారం ఇస్తున్నారు. అందుకే ముందు జాగ్రత్తగా ఈ రోజే రెండు రోజులకు సరిపడా ఏర్పాట్లు చేసుకుంటున్నారు. మంగళవారం రాత్రి సమయంలో లేదా మధ్య రాత్రి ముందస్తుగా మటన్, చికెన్, మందు తెచ్చుకొని, మరుసటి రోజు దసరా పండుగ చేసుకోవాలని అనుకుంటున్నారు. కొన్ని గ్రామాలలో ఒక రోజు తర్వాత బుధవారం రోజున దసరా పండుగ చేసుకోవాలని ఆలోచన చేస్తున్నారు. ఏది ఏమైనా ఈ యేడాది మాత్రం ప్రజలు రెండు రోజుల పాటు దసరా పండుగను జరుపుకోనున్నారు.

# ప్రిసైడింగ్ అధికారులు బాధ్యతాయుతంగా నిర్వహించాలి

**మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల, సెప్టెంబర్ 30 (ప్రభాత సమాచారం)**

2వ సాధారణ పంచాయతీ ఎన్నికల ప్రకటన వెలువడినందున ఎన్నికల కార్యచరణ అమలు చేయడం జరుగుతుందని, ఈ నేపథ్యంలో ప్రిసైడింగ్ అధికారులు తమకు కేటాయించిన విధులను బాధ్యతాయుతంగా నిర్వర్తించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు, శిక్షణ నోడల్ అధికారి శంకర్ లతో కలిసి పంచాయతీ ఎన్నికల నిర్వహణపై ప్రిసైడింగ్ అధికారులకు ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ పంచాయతీ ఎన్నికల ప్రకటన విడుదల అయినందున తదనగుణంగా ఎన్నికల నిర్వహణలో అధికారులకు అవసరమైన శిక్షణ అందించడం జరుగుతుందని తెలిపారు. నామినేషన్





ప్రక్రియ నుండి ఎన్నికల ఫలితాలు ప్రకటించే వరకు ఎన్నికల నోటిఫికేషన్, నామినేషన్, నామినేషన్ల పరిశీలన, పోటీలో ఉండే అభ్యర్థుల తుది జాబితా, పోస్టల్ బ్యాలెట్ పంపిణీ, ఫొటో ఓటర్ స్లిప్పుల పంపిణీ, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్, పోలింగ్ కేంద్రాలలో ఏర్పాట్లు, ఓటింగ్ నిర్వహణ ప్రక్రియ, ఫలితాలు వంటి ప్రతి అంశంపై అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. విధులు కేటాయించబడిన అధికారులు ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ఎన్నికల ప్రక్రియ సజావుగా నిర్వహించాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళి ఖచ్చితంగా పాటించాలని తెలిపారు. ప్రిసైడింగ్ అధికారులు పోలింగ్ ముందు రోజు, పోలింగ్ రోజున తమ పరిధిలోని పోలింగ్ కేంద్రాలలో ఏర్పాట్లను పర్యవేక్షించాలని తెలిపారు. పోలింగ్ రోజున ఓటర్ల గుర్తింపు పరిశీలన, బ్యాలెట్ పేపర్ జారీ, వేలుపై సిరాచుక్క, ప్రిసైడింగ్ అధికారి డైరీ, బ్యాలెట్ అకౌంట్ నిర్వహణ, చాలెంజ్, టెండర్ ఓట్ల జారీ విధులను పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం ఎన్నికల ప్రక్రియ నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్లు, అధికారులు పాల్గొన్నారు.



## దుర్గాదేవిగా అమ్మవారు

### అమ్మవారి దర్శనానికి పోటెత్తిన భక్తజనం

**రెబ్బెన, సెప్టెంబర్ 30 (ప్రభాత సమాచారం)**

కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా రెబ్బెన మండలం ఇందిరానగర్ గ్రామంలో వెలసిన శ్రీ కనకదుర్గాదేవి స్వయంభూ శ్రీ మహంకాళీ దేవస్థానంలో శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని తొమ్మిదవ రోజు అమ్మవారు దుర్గాదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చింది. అమ్మవారిని దర్శించడానికి వేలాది భక్తులు తరలి వచ్చారు. మంగళవారం దుర్గాష్టమి కావడంతో ఆలయ ప్రాంగణమంతా భక్తులతో కిటకిటలాడింది. మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు, డీసీసీ అధ్యక్షుడు విశ్వ ప్రసాద్ రావు, రెబ్బెన మండల నాయకులు, కాగజ్‌నగర్ డివిజన్ లెవల్ పంచాయతీ ఆఫీసర్ హరి ప్రసాద్ అమ్మవారిని దర్శించి అమ్మవారికి ఒడి బియ్యం, పట్టు వస్త్రాలు, నైవేద్యాలు, తలనీలాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. భక్తులకు ఆలయ ప్రధాన అర్చకుడు దేవార వినోద్ స్వామి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం ఆలయ అధ్యక్షుడు తిరుపతి గౌడ్ ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ఏర్పాటు చేశారు.

## బీజేపీలో పలువురి చేరిక



**కాగజ్‌నగర్, సెప్టెంబర్ 30 (ప్రభాత సమాచారం)**

కాగజ్‌నగర్ పట్టణంలోని ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు నివాసంలో మంగళవారం ప్రశాంత్ ఆధ్వర్యంలో పట్టణంలోని సంఘం బస్తీ, సుభాష్ కాలనీకి చెందిన పలువురు యువకులు పెద్ద ఎత్తున బీజేపీలో చేరారు. వీరికి ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో సిర్పూర్ అసెంబ్లీ కన్వీనర్ గొల్లపల్లి వీరభద్ర చారి, అరుణ్, సాయి, అనిల్ పాల్గొన్నారు.

## దసరా ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు

**ఆదిలాబాద్, సెప్టెంబర్ 30 (ప్రభాత సమాచారం)**

అనాదిగా వస్తున్న దసరా ఉత్సవాలను ఈ ఏడాది సైతం ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేపడుతున్నామని ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. హిందూ నమాజ్ ఉత్సవ్ సమితి ఆధ్వర్యంలో ఆదిలాబాద్ పట్టణంలోని దసరా మైదానంలో నిర్వహించనున్న దసరా ఉత్సవాలకు మఠాధిపతి యోగానంద్ సరస్వతితో కలిసి మంగళవారం భూమి పూజ చేశారు. చెడుపై విజయం సాధించినందుకు జరుపుకునే గొప్ప పండుగ దసరా అన్నారు. ఉత్సవాలకు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో హిందూ ఉత్సవ సమితి అధ్యక్షులు హనుమాన్లు, రాళ్ల బండి మహేందర్, జ్యోతి రెడ్డి, సచిన్, భరత్ పాల్గొన్నారు.



## స్వయం ఉపాధితో మహిళలు ఆర్థికంగా ఎదగాలి

**నార్నూర్, సెప్టెంబర్ 30 (ప్రభాత సమాచారం)**

మహిళలు స్వయం ఉపాధితో ఆర్థికంగా ఎదగాలని నార్నూర్ సహకార సంఘం చైర్మన్ ఆడే సురేష్, సర్పంచ్‌ల సంఘం మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బానోత్ గజానంద్ అన్నారు. మంగళవారం ఆదిలాబాద్ జిల్లా నార్నూర్ మండల కేంద్రంలోని త్రిరత్న బుద్ధ విహార్‌లోని భవన్ లోజిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ ఎస్ఇఆర్‌పి సహకారంతో బాంబు క్రాఫ్ట్ సంఘం సభ్యులకు అందించిన పరికరాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుంటూ మహిళలు స్వయం ఉపాధితో ఆర్థికంగా ఎదగాలని ఆకాంక్షించారు. మార్కెట్ లో డిమాండ్ ఉన్న సామగ్రిని వెదురుతో తయారు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమం



లో ఐటీడీఏ మాజీ డైరెక్టర్ మాన్కు, సహకార సంఘం డైరెక్టర్ కాంతారావు, జేఏసీ మాజీ చైర్మన్ రాథోడ్ ఉత్తమ్, నాయకులు దేవ్ రావ్, బిక్కు, ప్రకాష్, మహేందర్, ఫిరోజ్ ఖాన్, సుల్తాన్ ఖాన్,దుర్గే రుక్మాబాయి, మీనాబాయి తదితరులున్నారు.

## పట్టుదలతో చదివి.. అనుకున్నది సాధించి

**మామడ, సెప్టెంబర్ 30 (ప్రభాత సమాచారం)**



పట్టుదలతో చదువుకుంటూ జీవితంలో ఉన్నత స్థానం సాధించాలనే సంకల్పం ఉంటే విజయం మన అడుగుజాడల్లోనే ఉంటుంది. అచ్చం అలాంటి పట్టుదలతో చదివి కలను నిజం చేసుకుంది పొన్కల్ గ్రామానికి చెందిన శ్రీజని. చిన్ననాటి నుంచే చదువులో చిచ్చర పిడుగులా రాణించిన ఆమె, నిరంతర శ్రమతో టీఎస్‌పీఎస్‌సీ గ్రేడ్-1లో ఎంపికై శిశు అభివృద్ధి, మహిళా సంక్షేమ శాఖలో సూపర్వైసర్ ఉద్యోగం సాధించింది. చింతకుంట లక్ష్మి, శేఖర్ దంపతుల కుమార్తె అయిన శ్రీజని చిన్న వయసులోనే ప్రతిష్టాత్మక ఉద్యోగం సాధించడం పట్ల గ్రామస్తులు, బంధువులు, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేసి అభినందించారు. శ్రమ, పట్టుదల, స్పష్టమైన లక్ష్యం ఉంటే కలలు నిజమవుతాయనే దానికి శ్రీజని విజయగాథ సాక్ష్యం.

### పంచాయతీ ఎన్నికల్లో కేటాయించిన విధులను

## అధికారులు విధులను పకడ్బందీగా నిర్వహించాలి

**కుమ్రంభీం జిల్లా కలె క్టర్ వెంకటేష్ దోత్రే**

**ఆసిఫాబాద్, సెప్టెంబర్ 30 (ప్రభాత సమాచారం)**

సాధారణ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో కేటాయించిన విధులను అధికారులు పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ సమావేశ వీసీ హాల్ నుంచి ఎస్పీ కాంతిలాల్ పాటిల్, అదనపు కలెక్టర్ దీపక్ తివారి, సబ్‌కలెక్టర్ శ్రద్ధశుక్లాలతో కలిసి సర్పంచ్, వార్డు సభ్యులు, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల నిర్వహణపై నోడల్ అధికారులు, తహసీల్దార్‌లు, ఎంపీడీవోలతో మంగళవారం సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎన్నిక ప్రవర్తన నియమావళి పకడ్బందీగా అమలు చేయాలన్నారు. నగదు అక్రమ మద్యం, చీరల పంపిణీ, ప్రభావితం చేసే వస్తువుల పంపిణీ చేయకుండా చర్యలు




తీసుకోవవాలని చెప్పారు. ప్రవర్తన నియమావళి అమలులో ఉందని తెలిపారు. సమావేశంలో జడ్పీ సీఈఓ లక్ష్మీనారాయణ, డీపీవో భిక్షపతి, గ్రామీణాభివృద్ధి అధికారి దత్తారాం, డీపీఆర్‌వో సంపత్‌కుమార్, మైనార్టీ అధికారి నదీమ్, ముఖ్య ప్రణాళికాధికారి వాసుదేవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



### ఆదివాసీ గూడేల్లో

## దసరా సంబరాలు షురూ

**జైనూర్, సెప్టెంబర్ 30 (ప్రభాత సమాచారం)**

దసరా పండుగను పురస్కరించుకొని ఆదివాసుల పాత సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు జాతరకు రూపంగా మారుతున్నాయి. ప్రకృతి దైవాల ఆరాధనతో దసరా సంబరాలు మార్లవాయి గ్రామంలోని మోతిగూడ కనక వంశీయులు కన్నెపల్లి పోచమ్మ తల్లి పూజకు బయలుదేరారు. ప్రకృతి దేవతలు, పంచభూతాల దేవతలు, వంశీయ కులగోత్ర దేవతలకు ప్రత్యేక దసరా పండుగకు వారం రోజు ముందు నుంచే నిర్వహించడం వారి ఆచార పూర్వీకుల నుండి వచ్చే సంప్రదాయాన్ని కొనసాగిస్తూ నిర్వహించడమేదే ఈ ఉత్సవాల్లో ప్రధానాంశం. ఈ సందర్భంగా కనక వంశానికి చెందిన మోతిగుడియా కుటుంబానికి చెందిన వారు కన్నెపల్లి మోతిగూడ అవ్వల్ (పోచమ్మ తల్లి) జాముల్ దరకు బయలుదేరారు. ఈ పూజ కార్యక్రమాల్లో గ్రామస్తులంతా వయస్సుతో సంబంధం లేకుండా పాల్గొన్నారు. నవధాన్యాలతో నైవేద్యాలు సమర్పించడమే కాకుండా మొక్కలు చెల్లించి, పశుపక్ష్యాదుల, పంట సిరులు, ఆరోగ్యంతో పాటు అడవి తల్లి క్షేమం కోరుతూ పూజ కార్యక్రమాలు నిర్వహిస్తారు.. తాతముత్తాతల పేర్లతో ప్రత్యేక పూజలు నిర్వహించడం ద్వారా వారిని స్మరించుకున్నారు. ఈ ఉత్సవాల్లో మార్లవాయి గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ కనక ప్రతిభ వెంకటేశ్వరరావు గారు కూడా పాల్గొని, ఆదివాసీ ఆచార వ్యవహారాల కట్టుబాట్లతో నియమనిష్టాలతో పాటిస్తూ... పోచమ్మ తల్లి పూజ కార్యక్రమానికి బయలుదేరారు.





# ఎన్నికల ప్రవర్తనా నియమావళి పాటించాలి

**ఎన్నికల అధికారి, కలెక్టర్ వెంకటేష్ దోత్రే**

**ఆసిఫాబాద్, సెప్టెంబర్ 30 (ప్రభాత సమాచారం)** స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా ప్రవర్తనా నియమావళిని కచ్చితంగా పాటించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన సమావేశ మదిరంలో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు, సర్పంచ్, వార్డు స్థానాల ఎన్నికల నిర్వహణపై మంగళవారం అధికారులు, గుర్తింపు రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జడ్పీటీసీ, ఎంపీటీసీ, సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికల నోటిఫికేషన్ వెలుడినందున అన్ని రాజకీయ పార్టీలు ఎన్నికల ప్రవర్తన నియమావళిని కచ్చితంగా పాటించాలని తెలిపారు. జిల్లాలో 15 జడ్పీటీసీలు, 127 ఎంపీసీటీ స్థానాలు, 335 గ్రామ పంచాయతీలు, 2874 వార్డు సభ్యుల స్థానాలు రాష్ట్ర ఎన్నికల సంఘం ఎన్నికల కార్యాచరణ విడుదల చేసిందని తెలిపారు. ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు రెండు విడుదలుగా నిర్వహించనున్నామని చెప్పారు. మొదటి విడతలో 8 మండలాలు, రెండో విడుతలో 7 మండలాలకు ఎన్నికలు నిర్వహించనున్నామని తెలిపారు. సర్పంచ్ ఎన్నికలు 7 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు ఉంటుందని, మధ్యాహ్నం 2 గంటల నుంచి ఓట్ల లెక్కింపు ఉంటుందన్నారు. అదే రోజు ఉప సర్పంచ్ ఎన్నిక జరుగుతుందన్నారు. ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల ఓటింగ్ పూర్తయిన తరువాత బ్యాలెట్ బాక్సులు స్ట్రాంగ్ రూంలో భద్రపరిచి రెండు అంచలుగా పోలీసు భద్రత కల్పించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగే విధంగా సహకరించాలని కోరారు. సమావేశంలో జడ్పీ సీఈవో లక్ష్మినారాయణ, డీపీవో భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.



## అదుపు తప్పితే అంతే సంగతులు!

**రెబ్బన, సెప్టెంబర్ 30 (ప్రభాత సమాచారం)** రెబ్బెన మండలం గోలేటి గ్రామంలోని సింగరేణి కాలనీలో రోడ్డుపై ఏర్పడిన గుంతతో కార్మికులు, కార్మికేతరులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షానికి రామాలయం వీధిలోని కాల్వర్టు కుంగిపోయింది. రోడ్డు కుంగిపోయి ప్రమాదకరంగా మారిందని సింగరేణి అధికారులు స్పందించి కాల్వర్టుకు మరమ్మత్తులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## భూభారతితో సమస్య పరిష్కారం

**మందమర్రి, సెప్టెంబర్ 30 (ప్రభాత సమాచారం)** తెలంగాణ ప్రభుత్వం భూ సమస్యల పరిష్కారం కోసం నూతనంగా తీసుకువచ్చిన భూ భారతి పోర్టల్‌తో గత ఏడు సంవత్సరాలుగా పరిష్కారానికి నోచుకోని భూ సమస్య పరిష్కారమైంది. ఈ మేరకు బాధితులు మంగళవారం వివరాలు వెల్లడించారు. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని తిమ్మాపూర్ శివారులోని 163 సర్వే నెంబర్‌లో 3.32 గుంటల భూమి రాధాకిషన్ రావు, నర్సింగ్ రావుల పేరిట జాయింట్ పట్టా ఉండగా 2018లో జాయింట్ పట్టాను విడదీసి రాధాకిషన్‌రావు పేరిట మొత్తం భూమిని పట్టా మార్పిడి జరిగింది. దీనిని సరిచేయాలని కోరుతూ నరసింహారావు వారసులు సంవత్సరాల తరబడి రెవెన్యూ కార్యాలయం చుట్టూ తిరిగినప్పటికీ సమస్య పరిష్కారం కాకపోవడంతో 2020లో జిల్లా కలెక్టర్‌కు సమస్య పరిష్కరించాలని కోరుతూ దరఖాస్తు చేసుకొన్నారు. దీనిపై విచారించిన కలెక్టర్ జాయింట్ పట్టాను యధాతథంగా అమలు చేయాలని ఉత్తర్వులు జారీ చేశారు.

# దుర్గామాతకు బోనం సమర్పించిన మహిళలు

**మామడ, సెప్టెంబర్ 30 (ప్రభాత సమాచారం)** మండలంలోని పొన్కల్, ఆదర్శనగర్ గ్రామాల్లో ప్రతిష్టించిన దుర్గామాతకు మంగళవారం భక్తులు బోనాలు సమర్పించారు. ఈ సందర్భంగా బోనాలను నెత్తి పైన పెట్టుకొని గ్రామంలో ప్రధాన వీధుల వెంబడి ఊరేగింపుగా వెళ్లి ప్రత్యేకంగా తయారు చేసిన బోనాలను దుర్గామాతకు నైవేద్యంగా సమర్పించారు. అలాగే అమ్మ వారికి ప్రత్యేక పూజలు చేశారు. తమ కుటుంబాలను చల్లంగా చూడాలని దుర్గామాతను వేడుకున్నారు. కార్యక్రమంలో యూత్ సభ్యులు, గ్రామస్తులు, మహిళలు పాల్గొన్నారు.



# పారదర్శకమైన ఎన్నికలు నిర్వహించాలి



**మంచిర్యాల ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల, సెప్టెంబర్ 30 (ప్రభాత సమాచారం)** 2వ సాధారణ పంచాయతీ ఎన్నికల నిర్వహణ జిల్లాలో స్వేచ్ఛాయుతంగా, పారదర్శకంగా, నిష్పక్షపాతంగా జరిగే విధంగా ఎన్నికల అధికారులు విధులు నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలు 2 విడతలలో, సర్పంచ్ వార్డు సభ్యుల ఎన్నికలు 3 విడతలలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి జిల్లాలో పకడ్బందీగా అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని, 24 గంటలలో ప్రభుత్వ కార్యాలయాలలో, 48 గంటలలో పబ్లిక్ ప్లేసెస్ లలో, 72 గంటలలో పూర్తిగా రాజకీయ పార్టీలకు సంబంధించిన ఫ్లెక్సీలు, ఇతర ప్రచార సంబంధిత అంశాలను తొలగించడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికలకు సంబంధించి సభలు, సమావేశాలు నిర్వహించుకునేందుకు సంబంధిత అధికారుల నుండి అనుమతులు తప్పనిసరిగా పొందాలని, సరైన అనుమతి లేకుండా నిర్వహించకూడదని తెలిపారు. ఎన్నికల నిర్వహణలో భాగంగా ఫ్లయింగ్ సర్వేయలెన్సు టీం, స్టాటిస్టిక్స్ సర్వేయాలెన్స్ టీం లను ఏర్పాటు చేసి నిరంతరం పర్యవేక్షించడం జరుగుతుందని, నోడల్ అధికారులు, రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులు, ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులకు ఎన్నికల నిర్వహణపై శిక్షణ అందించడం జరిగిందని తెలిపారు. స్ట్రాంగ్ రూమ్, బ్యాలెట్ బాక్స్, బ్యాలెట్ పేపర్ ఇతర ఎన్నికల సంబంధిత ప్రతి అంశంలో అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఫిర్యాదుల పరిష్కారం కోసం ప్రత్యేక అధికారులను నియమించడం జరిగిందని, పెయిడ్ న్యూస్ సంబంధించి ప్రత్యేకంగా పర్యవేక్షించి సంబంధిత రాజకీయ పార్టీ/ అభ్యర్థి ఖాతాలో జమ చేయడం జరుగుతుందని తెలిపారు. ఓటర్లను ప్రభావితం చేసే అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి ఎన్నికల ప్రవర్తన నియమావళి ఖచ్చితంగా అమలు చేయడం జరుగుతుందన్నారు. పోలీస్, సంబంధిత శాఖల సమన్వయంతో పంచాయతీ ఎన్నికలను నిష్పక్షపాతంగా, నిర్వహించేందుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు.



### దసరా పండగ సెలవును

## మార్చడంలో విఫలం

**జైపూర్, సెప్టెంబర్ 30 (ప్రభాత సమాచారం)** దసరా పండగ సెలవును అక్టోబరు 3కు మార్చడంలో గుర్తింపు సంఘం ఏఐటీ యూసీ, ప్రాతినిథ్య సంఘం ఐఎన్‌టీయూసీలు విఫలమయ్యాయని హెచ్ఎంఎస్ నాయకులు పేర్కొన్నారు. మంగళవారం ఇందారం 1ఏగని, ఓసీపీలో కార్మికులతో కలిసి నిరసన వ్యక్తం చేశారు. నాయకులు మాట్లాడుతూ అక్టోబరు 2న గాంధీ జయంతి రోజునే దసరా పండగ రావడంతో కార్మికులు పండగను జరుపుకోలేక పోతున్నారన్నారు. పండగ సెలవును మూడవ తేదీకి మార్చాలని కార్మికులు, వారి కుటుంబీకులు ఎంత ఆశతో ఎదురు చూసినా జరగలేదన్నారు. ఈ రెండు సంఘాలు ఈ సమస్యను పరిష్కరించడంలో విఫలమయ్యాయన్నారు. కార్మికుల మనోభావాలకు అనుగుణంగా దసరా పండగ సెలవును అక్టోబరు 3కు మార్చాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు సారయ్య, సాయికుమార్, పాల్గొన్నారు.

### ఎస్టీ రిజర్వేషన్ వచ్చేదాకా

## న్యాయ పోరాటం ఆగదు



**కుభీర్, సెప్టెంబర్ 30 (ప్రభాత సమాచారం)** తమ గ్రామానికి ఎస్టీ రిజర్వేషన్ కల్పించే వరకు ప్రభుత్వంపై న్యాయపోరాటం చేస్తామని నిర్మల్ జిల్లా కుబీర్ మండలంలోని ఫకీర్ నాయక్ గిరిజన తండా నాయకులు, మాజీ సర్పంచులు గోపీచంద్ జాదవ్, పండిత్ జాదవ్ పేర్కొన్నారు. మంగళవారం వారు పైసా లోని సబ్ కలెక్టర్ అజ్మీర సంకేత్ కుమార్ ను కలిసి తమ గిరిజన తండాలో 1400 వరకు జనాభా ఉంది. అందులో ఏ ఒక్కరు కూడా బీసీలు లేకపోయినప్పటికీ బీసీ రిజర్వేషన్ కల్పించడంపట్ల ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే జరిగిన పొరపాటును సవరించి న్యాయం చేసి ఎస్టీ రిజర్వేషన్‌ను కల్పించాలని వినతి పత్రాన్ని అందించారు.

## ఆలయంలో యజ్ఞం పూజ కార్యక్రమం

**నిర్మల్, సెప్టెంబర్ 30 (ప్రభాత సమాచారం)** నిర్మల్ పట్టణంలోని ప్రియదర్శినినగర్ ఎన్టీఆర్ మార్కు గణపతి ఆలయం వద్ద మంగళవారం ఆలయ వార్షికోత్సవాన్ని నిర్వహించారు. ఆలయంలో పూజలు నిర్వహించి యజ్ఞ హోమ కార్యక్రమాలను నిర్వహించారు.

# పోలింగ్ కేంద్రం మార్చకపోతే ఎన్నికలు బహిష్కరిస్తాం

**కోటపల్లి, సెప్టెంబర్ 30 (ప్రభాత సమాచారం)** గ్రామంలో ఉన్న పోలింగ్ కేంద్రాన్ని మార్చకపోతే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను బహిష్కరిస్తామని సిర్సా గ్రామస్థులు హెచ్చరించారు. మంగళవారం సిర్సా గ్రామా నికి వెళ్లిన తహసీల్దార్ రాఘవేందర్‌రావుకు గ్రామస్థులు మూకుమ్మడిగా ఫిర్యాదు చేశారు. పోలింగ్ కేంద్రం ఉన్న పాఠశాల భవనం గ్రామం చివరన ఉండడంతో ఎన్నికల రోజు ప్రలోభాల వాతావరణం ఏర్పడుతుందని గత ఎన్నికల్లో దాడులు జరిగాయని, పోలీసు కేసులు నమోదైన సంఘట నలున్నాయని తెలిపారు. దీంతో మహిళలు, వృద్ధులు, దివ్యాంగులు పోలింగ్ కేంద్రానికి రాలేక భయంతో వెనుదిరుగుతున్నారని పేర్కొన్నారు. ప్రత్యామ్నాయంగా పంచాయతీ కార్యాలయం, మహిళ భవన్, రైతు వేదికలో పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. ప్రస్తుత పోలింగ్ కేంద్రం కొనసాగితే ఒక వర్గానికే లాభం జరుగుతుందని, ప్రజాస్వామ్యానికి నష్టం వాటిల్లుతుందని, దీనికై పోరాడుతామని, ప్రలోభాలకు లొంగకుండా ఓటు వేసే వాతావరణం కల్పించాలని గ్రామస్థులు కోరారు.





# ఆశావహుల సందడి.. స్థానిక సమరానికి సై

(ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి)

స్థానిక సంస్థల ఎన్నికలకు రాష్ట్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేయడంతో గ్రామాల్లో రాజకీయాలు వేడె క్కాయి. పల్లెల్లో పట్టు సాధించుకునేందుకు రాజకీయ పార్టీలు తమ వ్యూహాలకు పదును పెడుతున్నాయి. మెజార్టీ సీట్లు సాధించు కోవడమే లక్ష్యంగా ఎత్తుగడలతో ముందుకు సాగనున్నాయి. మొదటగా ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు, ఆ తర్వాత సర్పంచ్ ఎన్నికలు జరగనుండటంతో నెలన్నర పాటు గ్రామా ల్లో ఎన్నికల వాతావరణం కనిపించనుంది. ఆ తర్వాత మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికలు కూడా నిర్వహించే అవకాశం ఉంది. దీంతో రాజకీయ పార్టీలన్నీ విమర్శలు, ప్రతి విమర్శలకు కత్తులునూరుతున్నాయి. స్థానిక సంస్థల ఎన్నికలు సాధారణంగా అధికారంలో ఉన్న పార్టీకి కొంత మేర కలసివ స్తాయి. చేసిన అభివృద్ధి, సంక్షేమంతో పాటు భవిష్యత్‌లో చేయాల్సిన పనులు చెప్పుకోవడానికి అధికార పక్షానికి అవకాశం ఉం టుంది. ఇక ప్రతిపక్ష పార్టీలు ప్రభుత్వ వైఫల్యాలు, అమలుకాని ఎన్నికల హామీలపై ప్ర భుత్వాన్ని ప్రశ్నిస్తూ ఇరుకునపెట్టే ప్రయత్నం చేస్తుంటాయి.

**హస్తం పార్టీకి ప్రచార అస్త్రాలు..**

ఇక అధికార కాంగ్రెస్ పార్టీ, స్థానిక ఎన్నికల్లో విజయం సాధించేందుకు పటిష్టమైన ప్రణాళికలు రచిస్తున్నది. ఒక వైపు పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతానికి చర్యలు తీసుకుంటూనే మరో వైపు బీఆర్ఎస్, బీజేపీపైన విమర్శల జోరు పెంచుతోంది. అయితే గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో కాళేశ్వరం, ఫార్ములా ఈ కారు రేసులో అవినీతి జరిగిందని, విచారణకు ప్రభుత్వం ఆదేశించింది. బీఆర్ఎస్ హయాంలో రూ.లక్షకోట్లకు పైగా అవినీతి జరిగిందని విమర్శలతో పాటు బీఆర్ఎస్, బీజేపీ ఒక్కటేనని ప్రజలకు వివరించే ప్రయత్నం చేస్తోంది. పార్టీ అధికారంలోకి వచ్చాక అమలుచేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రచారాస్త్రాలుగా మల్చు కోవాలని భావిస్తున్నది. ప్రధానంగా రైతు రుణమాఫీ, రైతు భరోసా, సన్న వరికి రూ. 500 బోనస్ , ధరణి స్థానంలో భూమాత పోర్టల్ తీసుకురావడం వంటి అంశాలు గ్రామీణ ప్రాంతాల్లో ప్రభావం చూపుతాయని అధికార కాంగ్రెస్ పార్టీ అంచనా వేస్తున్నది. దీంతోపాటు ఇందిరమ్మ ఇళ్లు, మహిళల కు ఆర్టీసీలో ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల వరకు ఉచిత గృహవిద్యుత్, రూ. 500లకే గ్యాస్, రేషన్ షాపుల ద్వారా సన్నబియ్యం పంపిణీ వంటి అంశాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని నిర్ణయించింది. అంతేకాకుండా గ్రామ స్థాయిలో రెవెన్యూ వ్యవస్థ ప్రక్షాళన, ఫోర్త్ సిటీకి ఫౌం డేషన్, ఓఆర్ఆర్, ఆర్ఆర్ఆర్ మధ్య అభివృద్ధి, మూసీ నదీ ప్రక్షాళన, ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ వంటి కార్యక్రమాలను కూడా ప్రజల్లోకి తీసుకెళ్తామని కాంగ్రెస్ నేతలు చెబుతున్నారు. ఎస్సీ వర్గీకరణ, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అంశాన్ని కూడా ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని నిర్ణయిం చారు. అయితే యూరియా సమస్యపై క్షేత్రస్థాయిలో కొంతమేర వ్యతిరేకత వచ్చినప్ప టికి.. కేంద్రంతో ఎప్పటికిప్పుడు సంప్రదింపులు నిర్వహించి యూరియా సమస్యను చాలా వరకు పరిష్కరించినట్టు భావిస్తున్నారు.

- మెజార్టీ సీట్లు సాధించేందుకు పార్టీల వ్యూహాలు
- సంక్షేమం, అభివృద్ధితో పాటు..
గత బీఆర్ఎస్ పాలనపై కాంగ్రెస్ ఫోకస్
- ప్రభుత్వ వైఫల్యాలు, అమలుకాని హామీలే
బీఆర్ఎస్, బీజేపీ ప్రచారాస్త్రాలు
- సర్పంచు, ప్రాదేశిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యం..

**'బాకీ కార్డు'తో బీఆర్ఎస్ ప్రజల్లోకి..**

ప్రధాన ప్రతిపక్షమైన బీఆర్ఎస్ కూడా పార్టీ శ్రేణులను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూనే ఉంది. ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజా సమస్యలపై నిరంతరం క్షేత్రస్థాయిలో ఉంటూ పార్టీ కేడర్‌కు దిశానిర్దేశం చేస్తోంది. బీఆర్ఎస్ అధికారం కోల్పోయాక.. ఆ తర్వాత వచ్చిన పార్లమెంట్ ఎన్నికల్లో ఒక్క ఎంపీ సీటు గెలుచుకోకపోవడంతో కొంత కాలం స్థబ్దతగా ఉన్నప్పటికి.. ఇప్పుడు ప్రభుత్వంపై విమర్శ లు జోరు పెంచింది. ప్రభుత్వం తీసుకొచ్చిన హైడ్రాతో పేదల బతుకులు ఆగమైనాయని, యూరియా కొరతను తీర్చ డంలో ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని క్షేత్ర స్థాయిలో ఆందోళలను చేపడుతూ పార్టీలో మరింత కదలిక తీసుకొచ్చే ప్రయత్నం చేస్తున్నారు. మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ గజ్వేల్‌లోని తన వ్యవసాయ క్షేత్రం నుంచే పార్టీ శ్రేణులను ఎన్నికలకు సన్నద్ధం చేస్తున్నారు. ఇక కేటీఆర్, హరీశ్‌రావుతో పాటు పార్టీ ముఖ్య నేతలు నిత్యం ప్రజల్లోనే ఉంటూ ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టే ప్రయత్నం చేస్తున్నారు. తద్వారా పార్టీ శ్రేణులను పనిలో పెడుతున్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలుచేయ డంలో ప్రభుత్వం విఫలమైందని 'బాకీ కార్డు' పేరుతో వినూ త్న కార్యక్ర మాన్ని బీఆర్ఎస్ చేపట్టింది. యూరియా కొరత తో రైతులు ప్రభుత్వంపై తీవ్ర ఆగ్రహంతో ఉన్నారని, అది తమకు స్థానిక సంస్థల ఎన్నికల్లో కలిసి వస్తుందనే అభిప్రాయం తో గులాబీ నేతలున్నారు.

**సత్తా చాటాలనే లక్ష్యంతో కమలదళం..**

లోకల్‌బాడీ ఎన్నికల్లో ఈసారి సత్తా చాటాలని కమల దళం ఉవ్విళ్లూరుతోంది. ఎన్నికల హామీలు నేరవేర్చడం, ప్రజా సమస్యలు పరిష్కరిం చడంలో ప్రభుత్వం విఫలమైందని చెబుతున్నారు. కాంగ్రెస్ పార్టీకి ప్రత్యామ్నాయంగా బీజేపీనే అంటూ ఆ పార్టీ నేతలు చెప్పుకుంటున్నారు. గ్రామాల్లో యు వత మెజార్టీగా బీజేపీనే ఆదరిస్తున్నారని, పంచాయతీల్లో మెరుగైన స్థానాలు వస్తాయనే అంచనాతో ఉన్నారు. 20 నెలల కాంగ్రెస్ పాలనలో గ్రామాలకు చేసిందేమి లేదని, ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలకు కేంద్ర వాటా ఉందన్న విష యాన్ని ప్రజలకు వివరించనున్నారు. వీటితో పాటు జాతీయ రహదారులు, కేంద్రం నిధులతోనే జాతీయ ఉపాధి హామీ పనుల వంటివి అమలవుతున్నాయనే విషయాన్ని ప్రజలకు వివరించాలనే ఆలోచనతో ఉన్నారు. అసెంబ్లీలో 8 మంది ఎమ్మెల్యేలతో పాటు 8 మంది ఎంపీలు కూడా ఉన్నందున ఆయా నియోజక వర్గాల్లో బీజేపీకి అనుకూల పవనాలు వీస్తాయని ఆ పార్టీ నాయకులు ఆశిస్తున్నారు.

**టికెట్ల కోసం మొదలైన ప్రయత్నాలు..**

స్థానిక ఎన్నికల్లో టికెట్ సాధించేందుకు ప్రధాన పార్టీలకు చెందిన కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ నేతలు తమ ప్రయత్నా లను స్పీడప్ చేశారు. రాష్ట్ర పార్టీ ముఖ్య నేతల దగ్గర లాబీయింగ్ పెరిగినట్టు తెలుస్తున్నది. రిజర్వేషన్ల ప్రకారం తమకు కలిసి వచ్చే ఆయా సామాజికవర్గాల నేతలు టికెట్లపై తమ వాదనలు పార్టీ ముఖ్యుల దగ్గర వినిపిస్తూ టికెట్లు తమకే ఇవ్వాలని విజ్ఞప్తులు చేసుకుంటున్నారు. రిజర్వేషన్ల ద్వారా ఈసారి జనరల్ స్థానాలు తగ్గడంతో ఆ సీట్లపై భారీ ఎత్తున ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలిసింది. ప్రధానంగా అధి కార పార్టీలో మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు తమ బంధువులు, వారసులను రంగంలోకి దింపేందుకు ప్రణాళికలు రచిస్తున్నట్లు పార్టీ వర్గాలు చెప్తున్నాయి. ప్రతిపక్ష బీఆర్ఎస్, బీజేపీలు గ్రామాల్లో పట్టున్న నాయకులను బరిలో దింపాలనే ఆలోచనతో ఉన్నారు. అన్ని పార్టీలకు చెందిన ఆశావాహులు గ్రామాల్లో హడావుడి చేస్తున్నారు.

## కుమ్రం భీం వర్ధంతికి మంత్రులకు ఆహ్వానం

**ఖానాపూర్, సెప్టెంబర్ 30 (ప్రభాత సమాచారం)**

ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్, కుమ్రం భీం మనువడు కుమ్రం సోనేరావు కమిటీ చైర్మన్ కుంరం లాల్‌షా, జైనూర్ ఏఎంసీ చైర్మన్ కుడ్మెత విశ్వనాథ్, కమిటీ సభ్యులు ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమా ర్క, గిరిజన శాఖ మంత్రి వడ్లురి లక్ష్మి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌లను కుమ్రం భీం 85వ వర్ధంతి ఉత్సవానికి ఆహ్వానించారు.





## ఆర్టీసీ బస్సు ఢీకొని ఇద్దరికి తీవ్ర గాయాలు

**మామడ, సెప్టెంబర్ 30 (ప్రభాత సమాచారం)**

మామడలో ఆర్టీసీ బస్సు బైక్‌ను ఢీకొనడంతో కప్పనపల్లి గ్రామానికి చెందిన నారాయణ (35), సంతోష్ (32)లకు తీవ్రగాయాలయ్యాయి. ఖానాపూర్ నుండి నిర్మల్ వైపు అతివే గంగా వస్తున్న బస్సు వీరిని ఢీకొట్టింది. స్థానికులు 108కి కాల్ చేయగా, మామడ అంబులెన్స్ వేరే కేసులో ఉండటంతో ఖానాపూర్ నుండి అంబులెన్స్ రావడానికి గంటకు పైగా సమయం పట్టింది. ఈలోగా క్షతగాత్రులు రోడ్డుపైనే పడి ఉన్నారు. చివరికి వారిని నిర్మల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలిం చారు. పోలీసులు కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## 18 నెలల బాలుడు మృతి

### ఆస్పత్రి ఎదుట కుటుంబ సభ్యుల ఆందోళన

**ఖానాపూర్, సెప్టెంబర్ 30 (ప్రభాత సమాచారం)**

నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో సరైన వైద్యం అందక 18 నెలల బాలుడు అయాన్స్ మృతి చెందాడని కుటుంబసభ్యులు ఆరోపించారు. మంగళవారం ఆస్పత్రి ఎదుట బాధిత కుటుంబసభ్యులు ఆందోళనకు దిగి ఆస్పత్రి ఫర్నిచర్‌ను ధ్వంసం చేశారు. మూడు రోజుల నుంచి జ్వరంతో బాధపడుతున్న ఆయనను చికిత్స కోసం నిర్మల్ పట్ట ణంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. బాలుడి పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌కు తీసుకెళ్లమని వైద్యులు సూచించారు. కుటుంబసభ్యులు తీసుకెళ్తుండగా మార్గమధ్యంలో అయాన్స్ మృతి చెందాడు.





## బాసరలో దొంగల హల్ చల్

**ముథోల్, సెప్టెంబర్ 30 (ప్రభాత సమాచారం)**

బాసర దొంగలకు కేరాఫ్ అడ్రస్‌గా మారిపోయింది. 15 రోజుల వ్యవధిలో ఒకే గల్లీలో ఒకే ఇంటి ఆవరణలో రెండు సార్లు దొంగతనానికి పాల్పడటం చర్చనీయాంశంగా మారింది. గతంలో ఇదే గల్లీలో తాళం వేసి ఉన్న ఇంట్లో బంగారం, కొంత నగదు పోగా మళ్ళీ అక్కడే తాళం వేసి ఉన్న ఇంట్లో దొంగతనానికి పాల్పడ్డారు. ముందు జాగ్రత్తతో వ్యవహరించిన ఇంటి యజమాని అన్ని సర్దుకుని పోవడంతో దొంగలకు ఏం దొరకలేదు. ఐతే మొన్న నలుగురు దొంగతనాలకు పాల్పడగా ఈ సారి ఓ లేడీ కిలాడీతో వచ్చి దొంగతనాలకు పాల్పడింది. ఆ ఇంటి ఆవరణలో ఉన్న సీసీటీవీ పుటేజ్‌లో తతంగం అంతా రికార్డు అయ్యింది. పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసుకున్నారు. ఓనర్లు కిరాయిదారులు జాగ్రత్తగా వ్యవహరించి సీసీటీవీ ఫుటేజ్ ఏర్పాటు చేసుకోవాలని ఎస్ఐ కోరారు. నిందితులను పట్టుకుంటామన్నారు.

## ఏర్పాట్లను ఎంపీ గోడం నగేష్

**ఆదిలాబాద్, సెప్టెంబర్ 30 (ప్రభాత సమాచారం)**

శ్రీ రామచంద్ర గోపాలకృష్ణ మఠాధిపతి శ్రీ యోగానంద సరస్వతి స్వామితో కలిసి మంగళవారం ఎమ్మెల్యే భూమి పూజ చేశారు. అదేవిధంగా దసరా నిర్మాణ కోసం చేపడు తున్న ఏర్పాట్లను ఎంపీ గోడం నగేష్ సైతం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చెడుపై విజయం సాధించినందుకు జరుపుకునే గొప్ప పండుగ దసరా అని అన్నారు. ఉత్సవాలకు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో ఉత్సవ సమితి అధ్యక్షులు హన్మండ్లు, ప్రధాన కార్యదర్శి రాళ్లబండి మహేందర్, బీజేపీ నాయకులు భరత్, కృష్ణ యాదవ్, జ్యోతి రెడ్డి, సూర్య కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

**నిర్మల్, సెప్టెంబర్ 30 (ప్రభాత సమాచారం)**

జిల్లా కేంద్రంలోని జయశంకర్ చౌరస్తాలో ఎస్పీ ఆదేశాల మే రకు మంగళవారం రూరల్ ఎస్సై లింబాద్రి ట్రాఫిక్ నిబంధ నలపై అవగాహన కల్పించారు. పాఠశాల విద్యార్థులు వాహ నదారులకు పుష్పగుచ్ఛం ఇచ్చి, హెల్మెట్ లేకపోతే కుటుంబా లు నష్టపోతాయని సూచించారు.



## పేకాట ఆడుతున్న 7గురి అరెస్ట్

**కాగజ్‌నగర్, సెప్టెంబర్ 30 (ప్రభాత సమాచారం)**

కాగజ్‌నగర్ పోలీసులు మంగళవారం బారెగుడా గ్రామ శివా రులో పేకాట ఆడుతున్న ఏడుగురిని అదుపులోకి తీసుకున్నా రు. వారి వద్ద నుంచి డబ్బు, వస్తువులు స్వాధీనం చేసుకున్నా రు. రూరల్ ఎస్సై సందీప్ కుమార్ మాట్లాడుతూ, తమ పరి ధిలో ఎలాంటి అక్రమ కార్యకలాపాలను సహించమన్నారు.



## పంట నష్టంతో రైతు ఆత్మహత్య

**కెరమెరి, సెప్టెంబర్ 30 (ప్రభాత సమాచారం)**

కెరమెరి మండలం తుమ్మగూడలో మంగళవారం విషా ద ఘటన చోటుచేసుకుంది. అడవి పందులు 10 ఎక రాల పత్తి పంటను ధ్వంసం చేయడంతో తీవ్రంగా నష్ట పోయిన రైతు అరవింద్ (35) పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. పెట్టుబడి కూడా రాదనే మన స్థాపంతో ఈ ఘాతుకానికి పాల్పడినట్లు కుటుంబ స భ్యులు తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేశారు.



# 'రాజా సాబ్' లానే 'జన నాయకుడు'

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా నిధి అగర్వాల్, రిద్ధి కుమార్, మాళవిక మోహనన్ లు హీరోయిన్స్ గా దర్శకుడు మారుతీ తెరకెక్కిస్తున్న అవైటెడ్ చిత్రం "ది రాజా సాబ్" కోసం అందరికీ తెలిసిందే. మరి నిన్న వచ్చిన ట్రైలర్ తో మరింత హైప్ పెంచుకుంది. అయితే పాన్ ఇండియా లెవెల్లో ఈ చిత్రం వచ్చే ఏడాది జనవరి 9న గ్రాండ్ గా రిలీజ్ కానున్నట్టు కన్ఫర్మ్ చేశారు.కానీ తమిళ్ వెర్షన్ మాత్రం జనవరి 10 అంటూ లాక్ చేశారు. అయితే అదే డేట్ లో కోలీవుడ్ బిగ్ స్టార్ విజయ్ జన నాయగన్ ఉన్న సంగతి తెలిసిందే. దీనితో తమిళ నాట రిలీజ్ సాఫీగా ఉండేందుకు రాజా సాబ్ ఒక రోజు వెనక్కి వెళ్ళాడు. మరి జన నాయగన్ తెలుగులో కూడా జన నాయకుడు పేరిట జనవరి 9 డేట్ కి లాక్ అయ్యింది.మరి ఎలాగైతే రాజా సాబ్ యూనిట్ ఒక రోజు తమిళ నాట రిలీజ్ ని వెనక్కి వేసుకున్నారో అదే విధంగా జన నాయకుడు కూడా తెలుగు స్టేట్స్ లో ఒకరోజు వెనక్కి వెళ్తాడో లేదో అనేది ఆసక్తిగా మారింది. మరి వీరు కూడా తెలుగులో ఓ రోజు వెనక్కి వెళితే ఏ సినిమాకి కూడా ఎలాంటి ఇబ్బంది ఉండదు.



# మెగాస్టార్‌కు జోడీగా లేడీ క్వీన్

ప్రస్తుతం స్వీటీ ఎలాంటి ప్రాజెక్ట్స్ లో నటించడం లేదు. సోషల్ మీడియా నుంచి కాస్త గ్యాప్ తీసుకొని పర్సనల్ లైఫ్ పై ఫోకస్ పెట్టారు.ఈ క్రమంలో అనుష్క ఓ బంపర్ ఆఫర్ అందుకున్నట్లు తెలుస్తోంది. మెగాస్టార్ బాబీ కాంబోలో రాబోతున్న 'మెగా 158' మూవీలో హీరోయిన్ గా నటిస్తున్నట్లు సినీ వర్గాల్లో టాక్.బాబీ టీమ్ అనుష్కను సంప్రదించింది కథ వినిపించగా.. ఆమెకు కూడా స్టోరీ బాగా నచ్చడంతో గ్రీన్ సిగ్నల్ ఇచ్చారట.ఈ వార్త ప్రస్తుతం నెట్టింట హాట్ టాపిక్ గా మారింది. అనుష్క చిరంజీవి క్రేజీ కాంబో కోసం ఫ్యాన్స్ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. అయితే దీని గురించి ఇంకా అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.తెలుగు స్టార్ హీరోలందరి సరసన నటించిన మెప్పించిన స్వీటీ.. ఇప్పటివరకు మెగాస్టార్ తో నటించలేదు. ఇది చిరంజీవితో అనుష్క నటించబోయే తొలి చిత్రం కానుంది.



# నాని-సుజిత్ యాక్షన్ థ్రిల్లర్

టాలీవుడ్ స్టార్ డైరెక్టర్ సుజిత్ పవర్ స్టార్ కాంబోలో వచ్చిన 'ఓజీ' బాక్సాఫీసు వద్ద సంచలనాలు సృష్టిస్తోంది. ఈ సినిమాకు సుజిత్ భారీ స్థాయిలో తెరకెక్కించి అభిమానులను మెప్పించారు. అంతేకాకుండా పలువురి స్టార్ హీరో ప్రశంసలు పొందుతున్నారు. 'ఓజీ' భారీ కలెక్షన్లు రాబడుతూ థియేటర్స్‌లో దూసుకుపోతుంది. ఈక్రమంలో.. సక్సెస్‌ఫుల్ డైరెక్టర్ సుజిత్ నెక్స్ట్ సినిమా కూడా ఇదే జోష్‌లో ఫిక్స్ అయినట్లు సమాచారం. నేచురల్ స్టార్ నాని సుజిత్ కాంబోలో ఓ యాక్షన్ థ్రిల్లర్ చిత్రం రాబోతున్నట్లు పలు పోస్టులు వైరల్ అవుతున్నాయి. ఇక ఈ ప్రాజెక్ట్‌ను డీవీవీ దానయ్య భారీ బడ్జెట్ నిర్మిస్తుండగా.. తమన్ సంగీతం అందిస్తున్నారు.ఈ సినిమాకు సంబంధించిన పూజా కార్యక్రమాలు విజయదశమి నాడు సెప్టెంబర్ 2న నిర్వహించాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నట్లు టాక్. ఈ చిత్రంలో 'ఓజీ'లో వర్క్ చేసిన వారు ఉండనున్నట్లు తెలుస్తోంది. అలాగే ఇందులో పృథ్విరాజ్ సుకుమారన్ విలన్‌గా కనిపించబోతున్నట్లు జోరుగా ప్రచారం జరుగుతోంది. అంతేకాకుండా ఈ చిత్రానికి 'బ్లడీ రోమియో' అనే టైటిల్ ఫిక్స్ చేయబోతున్నట్లు.. ఇది ఒక మల్టీ స్టారర్‌గా ప్రేక్షకుల ముందుకు రాబోతున్నట్లు తెలుస్తోంది. దీంతో ఈ సినిమాపై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇప్పటికే వరుస హిట్స్ సాధిస్తూ దూసుకుపోతున్న నాని.. ఈ యాక్షన్ థ్రిల్లర్‌లో ఎలా కనిపించబోతున్నాడనే దానిపై అంతా ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.



# పెళ్లి తర్వాత కొత్త చిత్రం?

గతేడాది కథానాయకుడు నాగచైతన్యతో వైవాహిక బంధంలోకి అడుగు పెట్టి కొత్త జీవితాన్ని ప్రారంభించారు నటి శోభిత. కానీ, ఆ తర్వాత తన నుంచి సినిమాల పరంగా ఏ కొత్త కబురు వినిపించలేదు. అయితే ఇప్పుడామె తదుపరి చిత్రం గురించి ఓ ఆసక్తికర విషయం బయటకొచ్చింది. ప్రముఖ తమిళ దర్శకుడు పా. రంజిత్ రూపొందిస్తున్న 'వెట్టువమ్'లో ఆర్య, వీఆర్ దినేశ్‌లతో కలిసి ప్రధాన పాత్ర పోషిస్తున్నట్లు సమాచారం. ఇదొక విభిన్నమైన ఫ్యూచరిస్టిక్ సైన్స్ ఫిక్షన్ డ్రామాగా ముస్తాబవుతోంది. శోభిత ఇందులో యాక్షన్ కోణంలో సాగే శక్తిమంతమైన పాత్రలో అలరించనున్నట్లు తెలుస్తోంది. చిత్రీకరణ దశలో ఉన్న ఈ సినిమా త్వరలో తెరపైకి రానుంది. 'తంగలాన్' లాంటి విజయం తర్వాత పా.రంజిత్ నుంచి రానున్న సినిమా కావడంతో దీనిపై ప్రేక్షకుల్లో మంచి అంచనాలు నెలకొని ఉన్నాయి.



# శుక్రాచార్యుడిగా అక్షయ్ ఖన్నా

దర్శకుడు ప్రశాంత్ వర్మ సినిమాటిక్ యూనివర్స్ నుంచి వచ్చిన తొలి సినిమా 'హనుమాన్'. గతేదాది సంక్రాంతికి విడుదలైన ఈ చిత్రం పాన్‌ఇండియా స్థాయిలో సత్తా చాటిన సంగతి తెలిసిందే. దీంతో ప్రశాంత్ తన సినిమాటిక్ యూనివర్స్ నుంచి వరుస ప్రాజెక్టులు విడుదల చేయనున్నారు. ఇందులోభాగంగా రానున్న మూడో సినిమా 'మహాకాళి' ఫీమేల్ సూపర్ హీరో చిత్రంగా ముస్తాబు కానుంది. దీనికి ప్రశాంత్ వర్మ కథ అందిస్తుండగా.. పూజ అపర్ణ కొల్లూరు దర్శకత్వం వహించనున్నారు. తాజాగా దీనికి సంబంధించిన అప్‌డేట్‌ను దర్శకుడు పంచుకున్నారు.ఇందులో బాలీవుడ్ నటుడు అక్షయ్ ఖన్నా శుక్రాచార్యుడిగా నటించనున్నట్లు తెలిపారు. "దేవతలనీడలో కాంతివంతమైన తిరుగుబాటు జ్వాలగా ఎదిగిన శుక్రాచార్యుడు.." అంటూ ఓ పోస్టర్‌ను పంచుకున్నారు. గతంలో ఈ 'మహాకాళి' గురించి ప్రశాంత్ వర్మ మాట్లాడుతూ.. "మా యూనివర్స్‌కు కొత్త శక్తి జోడైంది. అత్యంత భయంకరమైన చెడుపై యుద్ధం చేయడానికి కాళికాదేవి స్వరూపం రానుంది. సూపర్ హీరోలు ఎలా ఉంటారో ఈ చిత్రంలో చూపించనున్నాం" అని అన్నారు.ఇక ఈ యూనివర్స్‌లో భాగంగా ఇటీవల 'అధీర'ను ప్రకటించారు. ఎస్‌జే సూర్య కల్యాణ్ దాసరి ప్రధాన పాత్రల్లో నటిస్తున్నట్లు తెలిపారు. ఈ సూపర్ హీరో ఫిల్మ్‌కు శరణ్ కొప్పిశెట్టి దర్శకత్వం వహించనున్నారు



## సిద్ధ దాత్రి అవతారంలో
# సరస్వతీ అమ్మవారి దర్శనం

**ముథోల్, సెప్టెంబర్ 30 (ప్రభాత సమాచారం)**
సుప్రసిద్ధ పుణ్యక్షేత్రం చదువుల తల్లి కొలువైన శ్రీ జ్ఞాన సరస్వతి దేవి సన్నిధిలో శారదీయ నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి. 9వ రోజు మంగళవారం అమ్మవారు సిద్ధ ధాత్రి రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. సిద్ధి అంటే ఒక పని సిద్ధించడం, ధాత్రీ అంటే ఇచ్చేది. భక్తులు కోరే పనిని తీర్చే అమ్మవారు. ఇహ సుఖాలనే కాక, జ్ఞానాన్నీ, మోక్షాన్నీ కూడా సిద్ధిధాత్రీదేవీ ప్రసాదించగలదు తామరపువ్వులో కూర్చుని ఉండే సిద్ధిధాత్రీ దేవికి నాలుగు చేతులు ఉంటాయి. కమలం, గద సుదర్శన చక్రం,శంఖం ఉంటాయి. అమ్మవారిని ఆరాధించేవారికి బ్రహ్మజ్ఞానం లభిస్తుందని శాస్త్రలు చెపుతున్నాయి. అమ్మవారికి నైవేద్యంగా పరమాన్నం, పిండివంటలు అందించారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు అమ్మవార్లను దర్శించుకుని ఆలయ సన్నిధిలోని అక్షరాభస మండపాలలో తమ చిన్నారులకు అక్షరాబ్యాస పూజలు జరిపించి అమ్మవారి వద్ద మొక్కులు చెల్లించుకున్నారు. భక్తుల రద్దీకి అనుగుణంగా ఆలయ అధికారులు ఏర్పాట్లు చేశారు.

# దుర్గామాతకు బోనాలు సమర్పణ



**జన్నారం, సెప్టెంబర్ 30 (ప్రభాత సమాచారం)**
నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా, జన్నారం మండలం కవ్వాల్ గ్రామంలో గ్రామస్తులు మంగళవారం దుర్గామాతకు ఘనంగా బోనాలు సమర్పించారు. మహిళలు మంగళ హారతుల మధ్య బోనాలు నెత్తిన ఎత్తుకొని గ్రామంలో ర్యాలీ నిర్వహించి, అమ్మవారికి మొక్కులు తీర్చుకున్నారు. కార్యక్రమంలో భక్తులు, ప్రజలు పాల్గొన్నారు, గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.

# ఆమ్ ఆద్మీ పార్టీని బలోపేతం చేద్దాం

**నిర్మల్, సెప్టెంబర్ 30 (ప్రభాత సమాచారం)**
నిర్మల్ జిల్లాలో ఆమ్ ఆద్మీ పార్టీ బలోపితానికి కృషి చేద్దామని పార్టీ జిల్లా కన్వీనర్ సయ్యద్ హైదర్ అన్నారు. మంగళవారం నిర్మల్ జిల్లా కేంద్రంలో పార్టీ సమావేశం నిర్వహించి ఆయా మండలాలకు పార్టీ బాధ్యులను నియమించారు. కేజ్రీవాల్ నాయకత్వంలో ఆమ్ ఆద్మీ పార్టీ స్థానిక సంస్థల ఎన్నికల్లో తన పార్టీ అభ్యర్థులను నిలబెడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్ వినోద్ పాల్గొన్నారు.



# 'సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ





**ఆదిలాబాద్, సెప్టెంబర్ 30 (ప్రభాత సమాచారం)**
సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ అనే జిల్లా కలెక్టర్ రాజర్షి షా పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని ఇందిరా ప్రియదర్శిని స్టేడియంలో నిర్వహించిన బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్నారు. స్థానికులు అధికారులతో కలిసి బతుకమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజలందరూ పండుగలను భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవాలని కోరారు. దేవి నవరాత్రి ఉత్సవాల ముగింపు ఉట్నూర్‌లో ఘనంగా నిర్వహించారు. మంగళవారం ఉట్నూర్‌లో రాత్రి దుర్గాదేవి శోభాయాత్ర కన్నుల పండుగగా జరిగింది. అదే విధంగా సద్దుల బతుకమ్మ వేడుకలు ఊరు వాడలో వైభవంగా జరిగింది. ఉట్నూర్ మండల కేంద్రంలోని వినాయక్ చౌక్‌లో నిర్వహించిన బతుకమ్మ సంబరా లలో యువతులు, మహిళలు, చిన్నారుల తప్పట్లతో బతుకమ్మ ఆట పాటలతో మారుమోగింది. వీధులన్నీ సందడిగా మారాయి. బతుకమ్మ వేడుకలు శాంతియుతంగా జరిగేందుకు పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. అనంతరం గంగన్నపేటలో ఉన్న చెరువులో బతుకమ్మలను నిమజ్జనం చేశారు.

# అనాధ శరణాలయం వృద్ధులకు దుస్తులు పంపిణీ



**మందమర్రి, సెప్టెంబర్ 30 (ప్రభాత సమాచారం)**
జిల్లాలోని శ్రీరాంపూర్ శ్రీ సాయి అనాధ వృధాశ్రమం వృద్ధులకు పట్టణంలోని బురదగూడెం త్రిశక్తి, అష్టలక్ష్మి, కామాఖ్య దేవి, మహంకాళి దేవాలయం ఆధ్వర్యంలో దుస్తులు, నిత్యావసర సరుకులు అందజేశారు. దేవాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆలయ పూజారి సతీష్ భవాని చేతుల మీదుగా వృద్ధులకు దుస్తులు, దసరా పండుగ సందర్భంగా ఒకరోజు భోజనానికి అవసరమైన నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆలయ పూజారి సతీష్ భవాని మాట్లాడుతూ తెలంగాణలోనే అత్యంత వైభవంగా జరుపుకునే దసరా పండుగను అనాధ శరణాలయం వృద్ధులు పండుగను సంతోషం గా జరుపుకోవాలనే ఆశయంతో దుస్తులు, నిత్యావసర సరుకులు అందించామన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## ఎన్నికల ఖర్చు నివేదికలను
# దాఖలు చేయనందుకు పార్టీ తొలగింపు!

**ఆదిలాబాద్, సెప్టెంబర్ 30 (ప్రభాత సమాచారం)**
ఎన్నికల ఖర్చు నివేదికలను దాఖలు చేయనందుకు ఒక రాజకీయ పార్టీని రిజిస్టర్ పార్టీల జాబితా నుంచి తొలగించాలని ప్రతిపాదిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రాజర్షి షా మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. నవప్రజారాజ్యం పార్టీ 3 ఆర్థిక సంవత్సరాలకు (2021-22, 2022-23 మరియు 2023-24) వారి వార్షిక ఆడిట్ చేయబడిన ఖాతాలను నిర్దేశించిన గడువు తేదీలోపు అంటే వరుసగా 30.11.2022, 31.12.2023, 15.12.2024 తేదీలలో సమర్పించలేదని, ఇంకా నవ ప్రజారాజ్యం పార్టీ ఎన్నికల్లో పోటీ చేసింది కానీ నిర్ణీత వ్యవధిలోపు అసెంబ్లీ ఎన్నికల విషయంలో 75 రోజుల్లోపు, లోక్‌సభ ఎన్నికల విషయంలో 90 రోజుల్లోపు ఖర్చు నివేదికలను దాఖలు చేయలేదన్నారు. దీంతో ఆర్టికల్ 324, ప్రజాప్రాతినిధ్య చట్టం 1951లోని సెక్షన్ 29ఏ కింద ఎన్నికల కమిషన్ తన అధికారాలను వినియోగించుకుంటూ ఈ పార్టీ రిజిస్టర్ పార్టీల జాబితా నుంచి తొలగించాలని ప్రతిపాదిస్తున్నట్లు తెలిపారు. ప్రాతినిధ్యం ఏమైనా ఉంటే పార్టీ అధ్యక్షుడు లేదా ప్రధాన కార్యదర్శి తెలం గాణ ముఖ్య ఎన్నికల అధికారికి అఫిడవి ట్ సమర్పించాలన్నారు. ఈనెల అక్టోబర్ 8. తేదీన విచారణ ఉంటుందని, పార్టీ అధ్యక్ష, కార్యదర్శి హాజరు కావాలన్నారు. ఎలాంటి సమాధానం రాకపోతే, పార్టీ ఏమి చెప్పలేదని భావించి, ఎన్నికల కమి షన్ రద్దు చేస్తూ ఉత్వర్వులు జారీ చేస్తుందని పేర్కొన్నారు.

# భూ అక్రమార్కులపై కఠిన చర్యలు



### ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్.జీవన్‌రెడ్డి హెచ్చరిక
### పేదల భూమీ కబ్జాకు యత్నం, అట్రాసిటీ కేసులో బీజేపీ నేత అరెస్ట్

**ఆదిలాబాద్, సెప్టెంబర్ 30 (ప్రభాత సమాచారం)**
ఫోర్జరీ, దౌర్జన్యం, చీటింగ్ కేసులలో ప్రజలు నిర్భయంగా పోలీసు వ్యవస్థని సం ప్రదించవచ్చునీ ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి అన్నారు. నకిలీ పత్రాలు సృష్టిం చి ప్రభుత్వ, పేద ప్రజల భూములను కబ్జా చేయాలనుకున్న వారిపై కఠిన చర్యలు తప్పవన్నారు. మంగళవారం సమావేశంలో డిఎ స్పి మాట్లాడుతూ... మావల పోలీస్ స్టేషన్ పరిధిలో దళితుల భూమీ కబ్జాకు ప్రయత్నం చేసి, బెదిరించిన కేసులో బీజేపీ మాజీ కౌన్సిలర్, నిందితుడు ఉష్కం రఘుపతిని అరెస్టు చేసినట్లు తెలిపారు. తదుపరి న్యాయమూర్తి ఆదేశాల మేరకు జ్యూడిషల్ రిమాండ్ కు తరలించడం జరిగింది అని తెలిపారు. నిరుపేద అయినా ఫిర్యాదు దారుడు ఎరే గంగ న్న కు చెందిన భూమిని రఘుపతి కబ్జా చేసుకుని, బెదిరించడంతో బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. నిందితుడు రాఘుపతి పై ఇప్పటికే మావల పీఎస్ లో రౌడీ షీటు ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మావల సీఐ కర్ర స్వామి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## పొలం బాట ద్వారా రోడ్ల
# నిర్మాణానికి నిధుల మంజూరు

**ముథోల్, సెప్టెంబర్ 30 (ప్రభాత సమాచారం)**
ముధోల్ నియోజకవర్గంలో ఉపాధి హామీ పథకం కింద రోడ్ల నిర్మాణానికి 7 కోట్ల 97లక్షల 60 వేల రూపాయల నిధులు మంజూరైనట్లు ఎమ్మెల్యే రామరావ్ పటేల్ మంగళవారం తెలియజేశారు. ఈ నిధులతో గ్రామాల్లో పొలాలకు వెళ్లే రోడ్ల నిర్మాణం చేపట్టనున్నట్లు వెల్లడించారు. రోడ్ల నిర్మాణం చేపడితే రైతులకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని ఆయన అన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



**ముథోల్, సెప్టెంబర్ 30 (ప్రభాత సమాచారం)**
ముధోల్ నియోజకవర్గానికి చెందిన ఏడు మండలాల్లో స్థానికులకు మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ నారాయణరావు పాటిల్ మంగళవారం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ చేశారు. సుమారు 6 లక్షల విలువైన చెక్కులను పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శంకర్ చంద్రే, రామచంద్ర రెడ్డి, బసీరుద్దీన్, నాయకులు పాల్గొన్నారు.

# 30 పోలీస్ యాక్ట్ అమలు

**ఆసిఫాబాద్, సెప్టెంబర్ 30 (ప్రభాత సమాచారం)**



జిల్లాలో సెప్టెంబర్ 30 నుంచి అక్టోబర్ 31 వరకు నెల రోజుల పాటు పోలీస్ యాక్ట్ అమలులో ఉంటుందని ఎస్పీ కాంతిలాల్ పాటిల్ మంగళవారం తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా ఈ చర్యలు చేపట్టినట్లు తెలిపారు. కావున జిల్లాలో పోలీసుల అనుమతి లేకుం డా ఎలాంటి ర్యాలీలు, సభలు, ఊరేగింపులు, ధర్నాలు నిర్వహించరాదని స్పష్టం చేశారు.